# జి.యస్.టి. నెట్ వర్క్ కి మార్పు

ఎస్. శేఖర్

డిప్యూటి కమీషనర్ (జి.యస్.టి.ఎన్)

# వాణిజ్య పన్నుల శాఖ సంసిద్ధత

- సరియైన పాన్ నెంబరు, ఇ-మెయిల్ మరియు మొబైల్ నెంబర్ నమోదు చేసుకొనుట.
- వ్యాపారస్తుని లాగిన్ ద్వారా వ్యాటిస్ నందు పైన తెలిపిన మార్పులు చేసుకునే అవకాశం
- ప్రొవిజన్ సంఖ్య (జి.ఎస్.టిన్) మరియు పాస్ వర్డ్‌ను ప్రస్తుత వ్యాట్ చట్టంలో నమోదు కాబడిన వ్యాపారస్తులకు తెలియజేయుట.
- అధికారులకు, సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించుట.
- వర్తక, వ్యాపారస్తులకు మరియు ఇతర భాగస్వామ్య వర్గాలకు జి.ఎస్.టి. చట్టం వివరించుట.
- వార్తా పత్రికలు, ప్రసార మాధ్యము ద్వారా వ్యాపారుమరియు ప్రజలను చైతన్యవంతులను చేయుట.

# సవాళ్ళు

- 2.60 లక్షల మంది వ్యాట్ చట్టంలో నమోదు కాబడిన వ్యాపారస్తులకు ప్రొవిజనల్ సంఖ్య (జి.ఎస్.టిన్) మరియు పాస్ వర్డ్‌ను సకాలంలో తెలియజేయడం.
- 3000 మంది అధికారులకు, సిబ్బందికి అవగాహన మరియు శిక్షణా తరగతులు నిర్వహించుట.
- వ్యాపరవర్గాలకు, టాక్స్ కన్సల్‌టెంట్లకు, వ్యాపార సంఘాలకు చట్టంపై అవగాన మరియు జి.ఎస్.టిన్ నెట్ వర్క్‌పై అవగాహన సదస్సులు నిర్వహించుట.
- వ్యాట్ చట్టంలో నమోదు కాబడిన వ్యాపారుస్తులను ది. 01-01-2017 నుండి 15-01-2017 మధ్య కొత్త నెట్‌వర్క్‌లోకి మార్పు చేయడం.

- వ్యాపారస్తులకు వారి ఇ-మెయిల్, మొబైల్ నెం. మరియు పాన్ నెం. మార్పు చేసుకొనవలెను.
- ఒకటి కంటే ఎక్కువ టిన్ నెంబర్ కలిగిన వ్యాపారస్తులు పాన్ నెంబర్ అధారంగా ఒకే టిన్ నెంబరును ఉపయోగించుకొనవలెను.
- జి.ఎస్.టి చట్టపరిధిలో “బిజినెస్ వర్టికల్స్ మాత్రమే” రెండవ జి.ఎస్.టిన్‌ను పొందుటకు అవకాశం ఉన్నది.
- జి.ఎస్.టిన్ వెబ్ సైట్ ద్వారా వ్యాపారస్తులు తమ దరఖాస్తును మరియు వివరములను పొందుపరచవలెను.
- జి.ఎస్.టిన్ వెబ్ సైట్‌ను ఉపయోగించుకొనుటకు మరియు పై తెలిపిన వివరములు పొందుపరుచుకొనుటకు కొత్త యూజర్ పేరును మరియు పాస్‌వర్డ్ తప్పని సరిగా పొందవలెను.

# కొత్త యూజర్ పేరు మరియు పాస్‌వర్డ్ రిజిస్టర్ చేసుకోవడం ఎలా?

- జి.ఎస్.టి. వెబ్ సైట్‌ను సందర్శించండి. (www.gst.gov.in)
- లాగిన్ పేజ్ డిస్‌ప్లే అవుతుంది.
- వాణిజ్య పన్నుల శాఖ ప్రొవిజనల్ సంఖ్య, (జి.ఎస్.టిన్) పాస్‌వర్డ్‌ని ఎంటర్ చేయండి.
- ప్రొవిజనల్ సంఖ్యను సరిచూసుకోవడానికి పేజ్ డిస్‌ప్లే అవుతుంది.
- మీ సరియైన ఇ-మెయిల్‌ను, మొబైల్ నెంబర్‌ను ఎంటర్ చేయండి.
- రెండు వన్‌టైమ్ పాస్‌వర్డ్స్ పైన తెలిపిన మెయిల్‌కు మరియు మొబైల్ నెంబర్‌కు పంపించబడును.
- పైన తెలిపిన వన్‌టైమ్ పాస్‌వర్డ్‌ను ఎంటర్ చేయండి.
- కొత్త యూజర్ పేరు మరియు పాస్‌వర్డ్ కొరకు పేజ్ డిస్‌ప్లే అవుతుంది.

- వ్యాపారస్తులు తమకు నచ్చిన యూజర్ పేరును మరియు పాస్‌వర్డ్‌ను ఎంటర్ చేయాలి. ఇవి అల్ఫాబెటికల్ మరియు సంఖ్యల ద్వారా 8-15 మధ్య నెంబర్లు కలిగివుండాలి.
- పైన తెలిపిన ఇ-మెయిల్ మరియు మొబైల్ నెంబరుకు మాత్రమే తదుపరి జి.యస్.టి. సమాచారము మరియు వివరములు పంపించబడును.
- ఇ-మెయిల్ మరియు మొబైల్ నెంబర్లను ది. 01-04-2017 వరకు మార్చుకొనుటకు వీలులేదు.
- పైన తెలిపిన కొత్త యూజర్ పేరు మరియు పాస్‌వర్డ్‌లను కన్‌ఫర్మ్ చేయవలెను.
- సెక్యూరిటీ కోసం 5 ప్రశ్నలు డిస్‌ప్లే అవుతాయి. వీటికి సరియైన సమాధనములు పొందుపరచవలెను.
- కొత్త యూజర్ పేరు మరియు పాస్‌వర్డ్ పొందిన తర్వాత వీటి ద్వారా జి.యస్.టి. కామన్ పోర్టల్‌కు లాగిన్ అవ్వవచ్చును.

# జి.ఎస్.టి. నెట్‌వర్క్‌లోనికి నమోదు ఎలా కావలెను?

- మీరు పొందిన కొత్త యూజర్ పేరును మరియు పాస్‌వర్డ్‌ను ద్వారా లాగిన్ కావలెను.
- జి.ఎస్.టి.ఎన్. డాష్ బోర్డ్ స్క్రీన్ డిస్ప్లే అవుతుంది.
- “ప్రొవిజినల్ ఐ.డి ఎన్‌రోల్‌మెంట్” అనే ట్యాబ్‌పై క్లిక్‌చేయవెలెను. ఈ క్రింది సమాచారమును ఎంటర్ చేయవలసింది కోరుము.
  - ✓ వ్యాపార వివరములు
  - ✓ భాగస్వామ్యులు మరియు ప్రొమోటర్ల వివరములు.
  - ✓ ఆధీకృత వ్యక్తి యొక్క వివరములు (ఆథరైజ్డ్ సిగ్‌నేటరీ)
  - ✓ ప్రధాన వ్యాపార లావాదేవీలు జరుపు ప్రదేశము వాటి వివరములు.
  - ✓ అనుబంధ వ్యాపార లావాదేవీలు జరుపు ప్రదేశము వాటి వివరములు.
  - ✓ సరుకులు మరియు సేవలు వివరములు.
  - ✓ బ్యాంకు ఖాతాల వివరములు
  - ✓ వెరిఫికేషన్ వివరములు

- పైన తెలిపిన సమాచారములో ఎరుపు రంగు గుర్తుగల వివరములు తప్పనిసరిగా పొందుపరచవలెను.
- కొన్ని వివరములు మీ వ్యాట్ నమోదు సంఖ్య (టిన్ నెంబరు) ఆధారంగా వుండును.
- పైన తెలిపిన వివరాలు విడిగా సేవ్ చేసుకునే అవకాశం కలదు.
- వివరములను పొందుపరచిన తర్వాత డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికేట్ (డి.ఎస్.సి.) తప్పనిసరిగా పొందవలెను.
- కంపెనీ చట్టము ప్రకారము నమోదు కాబడిన వ్యాపారస్తులకు, తయారీదారులకు డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికేట్ (డి.ఎస్.సి.) తప్పనిసరిగా పొందవలెను. మిగిలిన వారికి తాత్కాలిక వెసులబాటు ఉన్న 6 నెలల కాలంలో డి.ఎస్.సి లేకుంటే అటువంటి జి.ఎస్.టిన్‌లు సరియైనవి కానివిగా గర్తింపబడును.

# డి.ఎస్.సి.ని ఎలా నమోదు చేసుకొనవలెను?

- కొత్త యూజర్ పేరు మరియు పాస్వర్డ్ ద్వారా జి.ఎస్.టి.వెబ్ సైట్ నందు లాగిన్ కావలెను.
- డాష్ బోర్డు నందు "అప్‌డేట్ డి.ఎస్.సి.ని సెలక్ట్ చేయవలెను.
- డి.ఎస్.సి. రిజిస్ట్రేషన్ కొరకు పేజి డిస్ప్లే అవుతుంది.
- పాన్ నెంబరు ఎంటర్ చేయవలెను.
- "సైన్ అనే చోట క్లిక్ చేసి సబ్‌మిట్ చేయవలెను.
- అప్లికేషన్ రిజిస్ట్రేషన్ నెంబరు (ఎ.ఆర్.ఎన్.) మీకు నెట్‌వర్క్ ద్వారా పంపబడును.
- జి.ఎస్.టి.ఎన్ లో ఏ సమాచారము మరియు వివరముల కొరకు ఎ.ఆర్.ఎన్. ఉపయోగించుకొనవలెను.